సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.గోవర్ధన్‌రెడ్డి, పక్కన ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ తదితరులు

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఎస్.గోవర్ధన్‌రెడ్డి

సూర్యాపేట లీగల్ : డిసెంబర్ 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు, ప్రధాన న్యాయమూర్తి ఎస్.గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కోర్టు ప్రాంగణంలో సివిల్, ప్రోహిబిషన్ పోలీస్, బ్యాంకు ఆఫీసర్లు, ఇన్సూరెన్స్ ప్యానల్ న్యాయవాదులతో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీవాణి, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.సుదర్శన్‌రెడ్డి, డి.మల్లయ్య, ఎస్పీ సన్‌ప్రీతిసింగ్, ఏఎస్పీ నాగభూషణం, డీఎస్పీలు జి.రవి, శ్రీధర్‌రెడ్డి, అడిషనల్ పీపీలు హేమలత, శ్రీలత, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు రాజశేఖర్, సురేందర్‌రెడ్డి, రఘువీర్‌రెడ్డి, శ్రీనునాయక్, రాము, చరమందరాజు, ఎస్ ఐలు పాల్గొన్నారు. అనంతరం లోక్ అదాలత్‌లలో ఎక్కువ కేసులు పరిష్కరించిన న్యాయవాదులు, పోలీసులకు ప్రశంసా పత్రాలు అందించారు.

రోడ్డుకు మరమ్మతులు చేయాలని ధర్నా

ధర్నా చేస్తున్న గ్రామస్తులు, మహిళలు

మఠంపల్లి, నవంబర్ 28 : మండలంలోని చౌటపల్లి గ్రామంలో ప్రధాన రహదారి గుంతలుగా ఏర్పడడంతో మరమ్మతులు చేపట్టాలని కోరుతూ స్థానికులు గురువారం ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారిపై నిరంతరం లారీలు, భారీ వాహనాలు వెళ్తుండడంతో రోడ్డుపై పెద్ద గుంతలు ఏర్పడి, దుమ్ము ఇండ్లలోకి వచ్చి అనారోగ్యానికి గురవుతున్నామన్నారు. చిరు వ్యాపారులు, టిఫిన్ సెంటర్లు నడుపలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చౌటపల్లి గ్రామస్తులు జగన్మోహన్‌రెడ్డి, సింగారపు అరుణ, స్థానిక మహిళలు, దుకాణదారులున్నారు.

కేజీబీవీ ఉపాధ్యాయులకు కనీస వేతనం చెల్లించాలి : టీఎస్‌యూటీఎఫ్

నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

మేళ్లచెర్వు, నవంబర్ 28 : కేజీబీవీ బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కనీస వేతనం చెల్లించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మేళ్లచెర్వు, చింతలపాలెం కేజీబీవీ ఎదుట గురువారం భోజన విరామంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం మండల ఉపాధ్యక్షుడు శ్రీమన్నారాయణ, ఎస్ఓలు పాల్గొన్నారు.

పింఛన్ల హామీని అమలు చేయాలి : నవీన్

పింఛన్‌దారులతో కలసి నిరసన తెలుపుతున్న నవీన్

నేరేడుచర్ల, నవంబర్ 28 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెట్టింపు పింఛన్ హామీని అమలు చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని దిర్శించర్ల గ్రామ పంచాయతీ ఎదుట పింఛన్‌దారులతో కలిసి గురువారం నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి నెల ఒకటో తేదీనే పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌కేవీ మండలాధ్యక్షుడు రాంబాబు, రామస్వామి, అంజమ్మ పాల్గొన్నారు.

ట్రాఫిక్‌పై అవగాహన ర్యాలీ

నేరేడుచర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నేరేడుచర్ల, నవంబర్ 28 : పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో గురువారం ట్రాఫిక్ నిబంధనలపై ప్రధాన వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, ఎస్ఐ రవీందర్, కమిషనర్ అశోక్‌రెడ్డి ట్రాఫిక్ రూల్స్ గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, డీజీఎం సుధాకర్, ఆర్ఐ సుజిత, కో ఆర్డినేటర్ నాగేందర్, ప్రిన్సిపాల్ సత్యనారాయణ పాల్గొన్నారు.

గ్రామీణ వ్యవసాయంపై రైతులకు అవగాహన

అవగాహన కల్పిస్తున్న బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ విద్యార్థినులు

గరిడేపల్లి, నవంబర్ 28 : మండలంలోని గడ్డిపల్లి కేవీకేలో శిక్షణ పొందుతున్న మల్లారెడ్డి యూనివర్సిటీకి చెందిన బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ విద్యార్థులు గురువారం మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో గ్రామీణ భాగస్వామ్య అంచనా కార్యక్రమంపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా సమస్యలు, అభివృద్ధి, పరిష్కార మార్గాలపై గ్రామ పటం ప్రదర్శించారు. కార్యక్రమంలో విద్యార్థులు పూర్ణిమ, అరుణ, సుజాత, పుష్ప, సందీప్, శ్రీనివాస్‌రావు, పుల్లయ్య, నరసింహారావు, వినోద్, వీరనారాయణ తదితరులున్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

నేరేడుచర్ల, నవంబర్ 28 : పట్టణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ సుప్రియ రెడీమేడ్ యాజమాని అల్లాని సతీశ్ సహకారంతో స్థానిక జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు రూ.15వేల విలువైన దుస్తులను క్లబ్ అధ్యక్షుడు రామస్వామి పాఠశాల హెచ్ఎం బట్టు మధుకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, కందిబండ శ్రీనివాసులు, విశ్వనాథ్, వెంకటేశ్వర్లు, బాలు, జానయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్

తుంగతుర్తి : బండరామారం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు నోటు పుస్తకాలు అంస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నాయకులు, కార్యకర్తలు తరలి రావాలి

- బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి

మఠంపల్లి : మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

నేరేడుచర్ల, నవంబర్ 28 : జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నేడు చేపట్టే దీక్షాదివస్ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి గురువారం ఓ ప్రకటనలో కోరారు. తెలంగాణ సాధన కోసం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేపట్టిన దీక్ష సందర్భంగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

కేసీఆర్ దీక్ష వల్లే తెలంగాణ రాష్ట్రం : అంజిరెడ్డి

- పాలకవీడు : కేసీఆర్ దీక్షా ఫలం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేడు సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పీఎస్‌సీఎస్ చైర్మన్ యరెడ్ల సత్యనారాయణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి భూక్యారవినాయక్, నాయకులు పసుపులేటి సైదులు, తాటికొండ వెంకట్‌రెడ్డి, మంద నాగయ్య, లక్ష్మీనారాయణ, అశోక్‌నాయక్, భిక్షం, లక్ష్మారెడ్డి, పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

- మఠంపల్లి : మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగే దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని పార్టీ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కొండేటి సుధాకర్‌రెడ్డి, బేత వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.
- గరిడేపల్లి : దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్ పిలుపునిచ్చారు. గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు అభిమానులు తరలి రావాలని కోరారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

- తుంగతుర్తి : దీక్షా దివస్ సందర్భంగా మండల పరిధిలోని బండరామారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో గురువారం నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పల్సా వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ పులుసు ఇందిర ఉప్పలయ్య పాల్గొన్నారు.

అధిక సంఖ్యలో తరలిరావాలి : ఎస్ఏ రజాక్

- మద్దిరాల : దీక్షా దివస్‌కు మండలంలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని పార్టీ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మాజీ వైస్ ఎంపీపీ బెజ్జెంకి శ్రీరాంరెడ్డి, మాజీ సర్పంచులు ఫోరం మండలాధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వడ్డాణం మధుసూదన్, దామెర్ల వెంకన్న, మారెల్లి యాకయ్య ఉన్నారు.
- నూతనకల్ : మండలంలో చేపట్టే దీక్షా దివస్‌ను నాయకులు విజయవంతం చేయాలని పార్టీ మండలాధ్యక్షుడు మున్నమల్లయ్య కోరారు. సమావేశంలో మాజీ సర్పంచ్ చూడి లింగారెడ్డి, మండల పార్టీ కార్యదర్శి బత్తుల సాయిలు, లింగరాజు ఉన్నారు.

నాటు సారా పట్టివేత

ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్న బెల్లం, పటిక

సూర్యాపేట రూరల్, నవంబర్ 28 : మండల పరిధిలోని జాటోతు తండాలో 8లీటర్ల నాటు సారా, 360 కేజీల బెల్లం, 40కేజీల పటికను గురువారం ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఎక్సైజ్ సీఐ మల్లయ్య తెలిపిన వివరాలు.. తండాలో సారా నిల్వలపై దాడులు నిర్వహించగా జాటోతు కౌసల్య ఇంట్లో నాటు సారా దొరికినట్లు తెలిపారు. అదే విధంగా తండాలోని వాంకుడోతు మురళి ఫర్టిలైజర్ దుకాణంలో తనిఖీలు చేయగా 360 కిలోల బెల్లం, 40 కిలోల పటిక లభించినట్లు పేర్కొన్నారు. ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ శోభారాణి ఉన్నారు.

వ్యవసాయ కార్మికులకు పింఛన్ ఇవ్వాలని తాసీల్దార్‌కు వినతి

తాసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

తుంగతుర్తి, నవంబర్ 28 : కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12వేల పింఛన్ అందిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు పేర్ల నాగయ్య ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం తాసీల్దార్ దయానందానికి వినతిపత్రం అందించి మాట్లాడారు. కార్యక్రమంలో గొడ్డలి నర్సయ్య, లక్ష్మన్న, మామిడి సుధాకర్, రాజ్‌కుమార్, లింగయ్య పాల్గొన్నారు.

నేడు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి రాక

పాలకవీడు/హుజూర్‌నగర్/నేరేడుచర్ల , నవంబర్ 28 : పాలకవీడు మండలంలోని అలింగాపురం గ్రామానికి శుక్రవారం శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి రానున్నట్లు మండల కాంగ్రెస్ నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అలింగాపురం నుంచి గరిడేపల్లి మండల కేంద్రం వరకు రూ.30 కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు మంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా నేరేడుచర్లలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి సమీక్ష సమావేశం నిర్వహిస్తారని తెలిపారు.

ఇద్దరు సీఐల బదిలీ

సూర్యాపేట, నవంబర్ 28 : జిల్లాలో ఇద్దరు సీఐలను బదిలీ చేస్తూ మల్టీజోన్ -2 ఐజీ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సూర్యాపేట ఇన్‌స్పెక్టర్ (ఎస్‌హెచ్ఓ)గా పని చేస్తున్న జి. రాజశేఖర్‌ను సూర్యాపేట రూరల్ సర్కిల్ సీఐగా బదిలీ చేశారు. పట్టణ డీఎస్‌బీలో పనిచేస్తున్న పి.వీరరాఘవులును ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు. సూర్యాపేట రూరల్ సర్కిల్ సీఐగా పనిచేస్తున్న వై.సురేందర్‌రెడ్డిని ఐజీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.

నేటి నుంచి సీపీఎం జిల్లా మహాసభలు

సూర్యాపేటటౌన్, నవంబర్ 28 : సీపీఎం జిల్లా తృతీయ మహాసభలు నవంబర్ 29, 30, డిసెంబర్ 1 తేదీల్లో జిల్లా కేంద్రంలో జరుగనున్న నేపథ్యంలో పార్టీ నేతలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా కేంద్రంలోని గాంధీపార్కులో వేలాది మందితో బహిరంగసభ నిర్వహించనున్నారు. ఈ సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి హాజరుకానున్నారు.

ఆర్థికబలం లేక రాజకీయంగా ఎదుగలేకపోతున్నాం : మురళి

సూర్యాపేటటౌన్, నవంబర్ 28 : ఆర్థిక బలం లేక పద్మశాలీలు రాజకీయంగా ఎదుగలేకపోతున్నారని తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి అన్నారు. స్థానిక పద్మశాలి భవన్‌లో గురువారం సంఘం సూర్యాపేట పట్టణ నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో ఆయన హాజరై మాట్లాడారు. జిల్లా కేంద్రంలో కొండ లక్ష్మణ్‌బాపూజీ విగ్రహ ప్రతిష్ఠకు కృషి చేస్తానన్నారు. శ్రీనివాస్, బొడ్డు గోవిందరావు, సత్యనారాయణ, వేణుగోపాల్, రమాదేవి ఉన్నారు.

రంజిత్ కుమార్‌కు కర్మవీరచక్ర అవార్డు

హుజూర్‌నగర్, నవంబర్ 28 : పట్టణానికి చెందిన స్వంతంత్ర కేంద్ర సహ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్, సామాజిక వ్యవస్థాపకుడు, కార్యకర్త దూగుంట్ల రంజిత్ కుమార్‌కు ప్రతిష్టాత్మిక రెక్స్ వీరచక్ర అవార్డు దక్కింది. ఐ-రెక్స్ గ్లోబల్ యూత్ ఫెలోషిప్‌కుగాను ఐక్యరాజ్య సమితి భాగస్వామ్యంతో ఢిల్లీ నోయిడాలో జరిగిన కార్యక్రమంలో ప్రదానం చేసినట్లు ఆయన గురువారం విలేకరులకు తెలిపారు.

వైభవంగా కార్తిక వనసమారాధన

మఠంపల్లి, నవంబర్ 28 : మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అల్లీపురం గ్రామంలో గల కండె వెంకటేశ్వర్లు మామిడి తోటలో కార్తిక వనసమారాధనను గురువారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మాశెట్టి అనంత రాములు మాట్లాడారు.

కొనుగోలు కేంద్రం ఏఈఓ పరిశీలన

అర్వపల్లి, నవంబర్ 28 : మండల పరిధిలోని కొమ్మాల పీఏసీఎస్, అర్వపల్లి ఐకేపీ సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఈఓ సత్యం గురువారం పరిశీలించారు. పీఏసీఎస్, సీఈఓ రామస్వామి, సెంటర్ ఇన్‌చార్జి శ్రీకాంత్, ఐకేపీ అర్వపల్లి సెంటర్ ఇన్‌చార్జి కృష్ణకుమారి ఉన్నారు.

కృత్రియ పశు సంతానోత్పత్తిపై అవగాహన కలిగి ఉండాలి : డాక్టర్ రాజశేఖర్

గరిడేపల్లి, నవంబర్ 28 : రైతులు కృత్రిమ పశు సంతానోత్పత్తిపై అవగాహన కలిగి ఉండాలని డీఎల్డీఏ ఈఓ డాక్టర్ రాజశేఖర్ అన్నారు. మండలంలోని సర్వారం గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సంతానోత్పత్తి మెగా శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు రవికుమార్‌నాయక్, సురేశ్, నరేశ్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ లింగయ్య, గోపాలమిత్రలు వీరారెడ్డి, మల్లికార్జున్, సైదులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉపాధి హామీ బిల్లుల చెల్లించాలి : సీపీఎం

నడిగూడెం, నవంబర్ 28 : ఉపాధి హామీ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని రామచంద్రాపురంలో గురువారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడుతూ గత నాలుగేండ్లుగా పోస్టు ఆఫీసుల్లో ఉపాధి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అధికారులు చొరవ తీసుకొని చెల్లించాలని కోరారు.

హాస్టళ్లను ప్రతి రోజూ తనిఖీ చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేటలోని ఎస్సీ -బీ బాయ్స్ హాస్టల్‌లో బియాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, నవంబర్ 28 : జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలను ప్రతి రోజు తనిఖీ చేపట్టాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ప్రీ పోస్ట్ మెట్రిక్యులేషన్ వసతి గృహాల అధికారులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మెనూ ప్రకారం ఆహారం అందించాలని, హాస్టళ్లను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. సమావేశంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన చందుపట్ల వార్డెన్‌పై కలెక్టర్ సీరియస్ అయ్యారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. రాంబాబు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ అధికారులు లత, శంకర్ పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర -బీవసతి గృహాన్ని గురువారం రాత్రి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, బియ్యం, స్టోర్ రూమ్‌ను స్వయంగా పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. కలెక్టర్ వెంట తాసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఏఓ సుదర్శన్‌రెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారి లత, సాయి గౌడ్, హరిశ్చంద్రప్రసాద్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఫుడ్ కమిటీలు ఏర్పాటు చేయాలి : ఎంఈఓ

తిరుమలగిరి, నవంబర్ 28 : విద్యార్థుల ఫుడ్ కమిటీలు ఏర్పాటు చేయాలని ఎంఈఓ శాంతయ్య అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్‌ను గురువారం ఆయన ఆకస్మికంగా తనఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. హెచ్ఎం మొదటగా మధ్యాహ్న భోజనం పరిశీలించిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని ఆదేశించారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల గురుకుల పాఠశాలను గురువారం ఎంఈఓ బాలూనాయక్ తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రిన్సిపాల్ అరుణ ఉన్నారు.

భావి తరాల కోసం లయన్స్ సర్వీస్ సెంటర్‌ను నిర్మించాలి

- మాజీ ఎంపీ బడుగుల

భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మాజీ ఎంపీ బడుగుల

సూర్యాపేటటౌన్, నవంబర్ 28 : జిల్లా కేంద్రంలో లయన్స్ సర్వీస్ సెంటర్ నూతన భవనాన్ని నిర్మించి భావితరాలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. లయన్స్ సర్వీస్ సెంటర్ నూతన భవన నిర్మాణానికి గురువారం ఆయన భూమిపూజ నిర్వహించి మాట్లాడారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు లయన్స్ సర్వీస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో తాను పాల్గొనగా సెంటర్ చాలా చిన్నదిగా ఉందని విశాలమైన భవన నిర్మాణం కోసం తన నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు మీలా మహదేవ్, వాసుదేవ్, లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట అధ్యక్షుడు కొత్తపల్లి లక్ష్మారెడ్డి, వెంపటి శభరీనాథ్, మీలా వంశీ, దోసపాటి గోపాల్, దేవిరెడ్డి రవీందర్‌రెడ్డి, గండూరి కృపాకర్ ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి: బీఆర్ఎస్

పాలకవీడు, నవంబర్ 28 : గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని బీఆర్ఎస్ యువజన నాయకుడు పెరుమాళ్ల సతీశ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిత్యం ఏదో ఒక గురుకులంలో కలుషిత ఆహారంతో విద్యార్థులు మృతి చెందుతున్నారనే వార్తలతో తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురువుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలల కాలంలో ఇప్పటివరకు సుమారు 50 మంది విద్యార్థులు వేర్వేరు కారణాలతో చనిపోయారని విమర్శించారు.

సీఎం రేవంత్‌రెడ్డికి పేద విద్యార్థుల ప్రాణాలంటే లెక్కలేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో ఆ శాఖ కుంటు పడిందని తక్షణమే గురుకులాలల్లో సరైన వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కళాశాల యాజమాన్యం వేధింపులు తాళ లేక విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

కోదాడ రూరల్, నవంబర్ 28 : పట్టణంలోని ఓ కళాశాల యాజమాన్యం ఫీజు పేరుతో చేస్తున్న వేధింపులు తాళలేక విద్యార్థిని గురువారం ఆత్మహత్యాయత్నం చేసింది. బాధితురాలు, స్థానికులు తెలిపిన వివరాలు.. అస్సాం రాష్ట్రానికి చెందిన విద్యార్థిని స్థానిక నర్సింగ్ కళాశాలలో హాస్టల్‌లో ఉంటూ బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. కొద్ది రోజులుగా కళాశాల యాజమాన్యం ఫీజు విషయంలో అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఎదురు మాట్లాడితే ఇష్టం వచ్చినట్లుగా దూషిస్తున్నారని తెలిపింది. దీంతో మనస్తాపానికి గురై గురువారం శానిటైజర్ తాగి ఆత్మహత్యాయత్నం చేయగా తోటి విద్యార్థినులు గమనించి వార్డెన్‌కు సమాచారం అందించారు. విద్యార్థినిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉంది. కాగా ఈ విషయమై పోలీసులను సంప్రదించగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పేర్కొన్నారు.

తాసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి

కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న వట్టి ఖమ్మంపహాడ్ ముస్లింలు

చివ్వెంల, నవంబర్ 28 : చివ్వెంల తాసీల్దార్ కృష్ణయ్యపై చర్యలు తీసుకోవాలని మండలంలోని వట్టి ఖమ్మం పహాడ్‌కు చెందిన ముస్లింలు గురువారం కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత రెండేండ్లుగా గ్రామ శివారులో ఉన్న వక్ఫ్ బోర్డు వివాదం గురించి తాసీల్దార్ కృష్ణయ్యను వివరాలు అడిగేందుకు కార్యాలయానికి వెళ్తే తమపై దురుసుగా మాట్లాడి దూషిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఎస్‌కే సర్ధార్, అఫ్సర్, మునీర్‌ఖాన్, నవీద్, అబ్బాస్ అలి, మల్సూర్, బడేసాహెబ్ ఉన్నారు.

సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగం : సీఐ శ్రీను నాయక్

తుంగతుర్తి, నవంబర్ 28 : దుకాణాలు, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందని సీఐ శ్రీను నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో గురువారం దుకాణదారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఐ క్రాంతి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

వధువు కావలెను

కోమట్లు లేక బి.సి. అమ్మాయి కావలెను. కోమట్ల అబ్బాయి 36, M.Sc., ప్రైవేట్ లెక్చరర్, వ్యవసాయం, 30 వేలు, ఆస్తి 50 లక్షలు నల్లగొండ సెల్:9121325068.

NLG-

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక